# సంగీత - లక్ష్య - లక్షణ - అభ్యాస క్రమం

మన సంగీతోత్పత్తికి ప్రధమ లక్షణకారులు ఆ సదాశివుడు, పార్వతి అమ్మవారు, బ్రహ్మ, నందికేశ్వరుడు, భర్త, దుర్గ, శక్తి, శార్దూల, కోహల, వాయు, కశ్యప, హనుమంత, రంభ, అర్జున, తుంబురు, రావణ, విశ్వావసు, అశ్వతరు మొదలయిన వారు.

లక్ష్య లక్షణకారులు రచించిన గ్రంథాలు ఇప్పుడు చూద్దామా ?

భరతుడు - నాట్య శాస్త్రం
శార్ఙ్గదేవుడు - సంగీత రత్నాకరము
అర్జున - అర్జున భరతము
అహోబలుడు - సంగీత పారిజాతము
రామామాత్యుడు - సర్వ మేళ కళానిధి
రఘునాథ భూపాలుడు - సంగీత సుధ
దామోదరుడు - సంగీత దర్పణం
గంగారాముడు - సంగీత సేతువు
భట్టాచార్యుడు - నాద దీపిక
నందికేశ్వరుడు - తాళాభినయ లక్షణము
భరతాచార్యుడు - ఆది భరతము
మతంగుడు - బృహద్దేశి
సింహ భూపాలుడు - సంగీత సుధాకరము
సోమనాథుడు - రాగ విభోదము
హరిపాలుడు - సంగీత సుధాకరము
హరిభట్టు - సంగీత దర్పణము
సదాశివ దీక్షితుడు - సంగీత సుందరము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ పైన చెప్పిన గ్రంథాలు అన్నీ సంగీత శబ్దార్థాలు, సంగీత విభాగ నాద ప్రశంస, నాద శబ్దార్థ ము, శ్రుతి ప్రశంస, జాతి విభాగ ములు, స్వర ములు, స్వర శ్రుతి నిర్ణయములు, చతుర్వింశతి శ్రుతులు, ద్వాదశ, శోడస, స్వర స్థాన ములు, రాగ విభాగ ము, మేళ ముల నిర్ణయము, మేళ నామములు, రాగ లక్షణ ము, రాగ నిరూపణ, రాగ సాంప్రదాయములు, రాగ ముల నామాలు , సంగీత పుట్టు పూర్వోత్తరాలు మొదలయినవి విశేషంగా వివరిస్తాయి.

గాత్ర ముతో కూడి, వాద్య నృత్య ములు అనుసరించి ఉండేదాన్ని సంగీత ము అంటారు అని సంగీతజ్ఞులు సెలవిస్తారు.

"లక్ష్య ప్రధానం ఖలు శాస్త్రం" అని పెద్దలు చెప్పినట్లు మన సంగీత ము లక్ష్య ప్రధాన మయినది. ఈ సంగీత అభ్యాస క్రమం ఇది

- సరళి
- జంట
- అలంకారం
- గీత ము
- ప్రబంధ ము
- రాయ ము సూళాది
- చిట్ట తాన ము
- స్వర జతి
- స్వర పల్లవి
- తాన వర్ణం
- పద వర్ణం
- చౌక వర్ణం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- కృతి
- కీర్తన
- పదము
- జావళి
- తిల్లాన
- రాగాలాపన
- తానం
- పల్లవి

ఇలా ఈ లక్షణ బద్ధమయిన సంగీతా రాగ సాంప్రదాయాలను మనకు అందించి అజరామరంగా నిలిచిపోయిన మన పూర్వులు ఎంతో ధన్య జీవులు.

గానం వల్ల కలిగే ఫలితం జీవన్ముక్తితో సమానం. అందుకు కారణం రాగం. ఈ రాగం వల్ల యాగ, యోగ, త్యాగ, భోగ ఫలాలు లభిస్తాయని మన పెద్దవాళ్ళు చెప్పిన మాట చద్ది మూట..

ఎక్కడయినా తప్పులు కనపడితే సరిదిద్దమని విన్నపము

Keywords: sangItamu, sangeetamu, yAga, yOga, tyAga, bhOga, pallavi, tAnam, rAgam, kriti, kIrtana, keertana, padamu, jAvaLi, tillAna, varNam , geetam, gItam, alankAram, saraLi, swaramu, swaram, prabandhamu, lakshya, lakshaNa, abhyAsam



PDF created with pdfFactory trial version www.pdffactory.com